epaper.manachourasta.com

# మన చౌరాస్తా

The Complete News way

మన చౌరాస్తా
Telugu News
Channel

సంపుటి : 01 | సంచిక : 123 | గురువారం | 03.10.2024







## ఒక్కేసి పువ్వేసి..

# చందమామ..

### ఘనంగా ఎంగిలి పూల బతుకమ్మ

బతుకమ్మ పండుగలో మొదటి రోజైన ఎంగిలిపూల బతుకమ్మ వేడుకలను బుధవారం జిల్లా వ్యాప్తంగా ఘనంగా జరుపుకున్నారు. మహిళలు, యువతులు రంగు రంగుల పూలు తెచ్చి బతుకమ్మలను పేర్చారు. ప్రధాన కూడళ్లలో ఉయ్యాల పాటలు పాడుతూ బతుకమ్మ ఆడారు. పట్టణంలోని బతుకమ్మ కుంట వద్ద జరిగిన వేడుకల్లో మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. - మన చౌరాస్తా, నెట్ వర్క్

2లో..










ఒక్కేసి పువ్వేసి..

# చందమామ..





Local News



# గాంధీ మార్గం అనుసరణీయం

## ▪ అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్

**జనగామ, మన చౌరాస్తా :** స్వేచ్ఛ, సమానత్వం కోసం బ్రిటిష్ పాలన నుంచి భారత దేశానికి స్వాతంత్ర్యం సాధించడంలో కీలక పాత్ర పోషించిన బాపూజీ మహాత్మా గాంధీ అని, ఆయన మార్గం అనుసరణీయమని అదనపు కలెక్టర్ పింకేశ్ కుమార్ అన్నారు. బుధవారం కలెక్టర్ కార్యాలయంలో జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో మహాత్మా గాంధీ జయంతి ఉత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గాంధీజీ చిత్ర పటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం అదనపు కలెక్టర్ మాట్లాడుతూ సమానత్వం, శాంతి కోసం గాంధీజీ చేపట్టిన పోరాటాలు, సిద్ధాంతాలు మనకు ప్రేరణగా నిలిచాయన్నారు. విదేశీ వస్తువులను బహిష్కరించాలని దేశంలో తయారయ్యే దుస్తులను మాత్రమే ధరించాలని ఆనాడు గాంధీజీ చేపట్టిన ఉద్యమ ఫలితమే ఈనాడు జాతీయ చేనేత దినోత్సవంగా జరుపుకుంటున్నామన్నారు. అహింస అనే ఆయుధంతో చేపట్టిన ఉద్యమాలు యావత్ ప్రపంచానికే స్ఫూర్తిగా నిలిచాయన్నారు. గాంధీజీ కన్న కలలు సాకారం అయ్యేలా వారి అడుగుజాడల్లో నడుస్తూ స్వాతంత్ర్య ఫలాలను భవిష్యత్ తరాల వారికి అందేలా ప్రతి ఒక్కరం కృషి చేయాలన్నారు. పారిశుద్ధ్యం మెరుగు కోసం జిల్లాలో చేపట్టిన స్వచ్ఛతా హి కార్యక్రమం విజయవంతంగా కొనసాగుతుందన్నారు. కార్యక్రమంలో జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ అధికారి రవీందర్, వ్యవసాయ శాఖ అధికారి రామారావు నాయక్, విద్యాశాఖ అధికారి రాము, పశుసంవర్ధక శాఖ అధికారి రాధా కిషన్ పాల్గొన్నారు.



## అసత్యం ఆడరాదు..

మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా జిల్లా న్యాయ సేవధికారి సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జ్ విక్రమ్ సబ్ జైలును సందర్శిం చారు. ఈ సందర్భంగా మహాత్మాడి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఖైదీలకు మహాత్మా గాంధీ ఆచరించిన సూత్రాల గురించి వివరించారు. అసత్యం ఆడరాదు.. ఎల్లప్పుడూ సత్యమునే పలకవలెను.. అనే తాను నమ్మిన సిద్ధాంతాన్ని గాంధీ చివర వరకు ఆచరించారని తెలిపారు. కార్యక్రమంలో సబ్ జైల్ సూపరింటెండెంట్ కృష్ణ కాంత్ పాల్గొన్నారు.



## కార్మికులకు సన్మానం

గాంధీ జయంతి పురస్కరించుకొని జనగామ పురపాలక సంఘ కార్యాలయంలో స్వచ్ఛత హి సేవ- 2024 కార్యక్రమంలో భాగంగా మున్సిపల్ కౌన్సిల్ హాల్ లో పారిశుద్ధ్య కార్మికులకు సన్మానం ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో చైర్‌పర్సన్ పోకల జమున , కౌన్సిలర్లు, కమిషనర్ వెంకటేశ్వర్లు, సానిటరీ ఇన్‌స్పెక్టర్, పురపాలక సంఘ సిబ్బంది పాల్గొన్నారు.





## ఘనంగా గాంధీ జయంతి

**బచ్చన్నపేట, మన చౌరాస్తా :** బచ్చన్నపేట మండల కేంద్రంలో మహాత్మా గాంధీ జయంతిని పురస్కరించుకొని చౌరస్తాలోని మహాత్మా గాంధీ విగ్రహం దగ్గర కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు నూకల బాల్‌రెడ్డి, టౌన్ అధ్యక్షుడు మహాత్మా చారి ఆధ్వర్యంలో నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు నూకల బాల్ రెడ్డి మాట్లాడుతూ సత్యాగ్రహం ఆయుధంగా చేసుకొని అహింసా మార్గంలో పోరాడి కోట్లాది మంది భారతీయులకు స్వేచ్ఛ స్వతంత్రాలు అందించిన మహాత్మా గాంధీ అందరికీ ఆదర్శమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో బచ్చన్నపేట మండల కాంగ్రెస్ నాయకులు, మహిళా నాయకులు పాల్గొన్నారు.



## చేర్యాల మున్సిపాలిటీలో...

**చేర్యాల, మన చౌరాస్తా :** చేర్యాల మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ చైర్ పర్సన్ అంకుగారి స్వరూప రాణి అధ్యక్షతన గాంధీ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గాంధీజీ అహింస, సత్యాగ్రహం ఇలాంటి పద్ధతులను అవలంబించి దేశానికి స్వాతంత్రం తెచ్చాడని, గాంధీజీ అడుగుజాడల్లో ప్రజలందరూ నడుచుకోవాలని అన్నారు. గాంధీ జయంతిని పురస్కరించుకొని శ్రమదానం చేయడంతో పాటు తడి చెత్త, పొడి చెత్తపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో వైస్ చైర్మన్ నిమ్మ రాజీవ్ రెడ్డి, కౌన్సిలర్లు చెవిటిలింగం, ఆడెపు నరేందర్, సందుల సురేష్, తుమ్మలపల్లి లీల, పచ్చిమట్ల సతీష్ గౌడ్, కోఆప్షన్ సభ్యులు ఆరోగ్య రెడ్డి, మున్సిపల్ కమిషనర్ నాగేందర్, మేనేజర్ ప్రభాకర్, సీనియర్ అసిస్టెంట్ కృష్ణ, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.



## స్వచ్ఛ కార్మికులకు సన్మానం

**జనగామ, మన చౌరాస్తా :** మహాత్మాగాంధీ జయంతిని పురస్కరించుకుని జన విజ్ఞాన వేదిక జనగామ జిల్లా శాఖ ఆధ్వర్యంలో జనగామ ఆర్టీసీ ప్రయాణ ప్రాంగణంలో 'పరిశుభ్ర జీవనం.. ఆరోగ్య సమాజం' అనే అంశంపై ప్రయాణికులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్టీసీలో పనిచేస్తున్న 9 మంది స్వచ్ఛ కార్మికులను సన్మానించారు. కార్యక్రమంలో డిపో మేనేజర్ స్వాతి, డాక్టర్ వంశీ, జేవీవీ రాష్ట్ర కార్యదర్శి ఆకుల శ్రీనివాసరావు, జిల్లా గౌరవాధ్యక్షుడు సాంబరాజు యాదగిరి, జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు రవీందర్, ఉమాదేవి, ఉపాధ్యక్షులు మర్రెడ్డి, చంద్రశేఖర్ రావు, కోశాధికారి లక్ష్మణ్, బాధ్యులు బాల రాజు, సత్తయ్య, శ్రీనివాసచారి, కృష్ణ, అంజనేయాచారి, శారద, విజయ్ తదితరులు పాల్గొన్నారు.



# భక్తిభావంతో నడుచుకోవాలి

**రఘునాథపల్లి, మన చౌరాస్తా :** ప్రతీ ఒక్కరు భక్తిభావంతో నడుచుకోవాలని మహాదేవ స్వామి దేవాలయ కమిటీ చైర్మన్ కూరెళ్ల పెద్ద ఉపేందర్ గుప్తా అన్నారు. మండల కేంద్రంలోని మహాదేవ స్వామి దేవాలయ ప్రాంగణంలో బుధవారం పరమశివుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మహా అన్న దాన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఆలయ పూజారి పిండిపోలు శ్రీనివాస్ శర్మ, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కోళ్ల రవి గౌడ్, చింతకింది కృష్ణమూర్తి నేత, కూరెళ్ల వేద కుమార్ గుప్తా, కొన్నే రమ, ఆకుల జ్యోతి, ఇంజపూరి రమ, బచ్చు చిరంజీవి గుప్తా, లింగయ్య గుప్తా తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి పోటీలకు ఆకునూరు స్టూడెంట్లు

**చేర్యాల, మన చౌరాస్తా :**

చేర్యాల మండలంలోని ఆకునూరు జెడ్పి హెచ్ ఎస్ విద్యార్థులు జిల్లా స్థాయి పోటీల్లో ప్రతిభ కనబరిచి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక అవ్వడంపై స్కూల్ హెచ్ఎం ఐలయ్య, ఉపాధ్యాయులు, గ్రామస్తులు విద్యార్థులను అభినందించారు. విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో రాణించడం చాలా సంతోషకరమని అన్నారు. ఏం సాత్విక, పి.అవంతిక, అరిస్టిక్ యోగ జూనియర్ విభాగంలో సిహెచ్. భార్గవి, జి.సంజన, ట్రెడిషనల్ యోగ సబ్ జూనియర్స్ విభాగంలో, వి.శిరీష, అరిస్టిక్ యోగా జూనియర్స్ విభాగంలో, టి. దివ్యశ్రీ, అరిస్టిక్ యోగ సింగిల్ సబ్ జూనియర్ విభాగంలో ఎంపికయ్యారు. రాష్ట్ర స్థాయి యోగా పోటీలు సంగారెడ్డిలో ముదిరాజ్ భవన్ లో మూడు నాలుగు ఐదవ తేదీల్లో జరుగుతున్నాయి.



# ఘనంగా నల్ల నర్సింహులు జయంతి

జనగామ, మన చౌరాస్తా : టైగర్ నల్ల నర్సింహులు జయంతి వేడుకలను జనగామలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయం ఎదురుగా ఉన్న నల్ల నరసింహులు విగ్రహానికి పోపా అధికార ప్రతినిధి పిట్టల సతీష్ ఆధ్వర్యంలో పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ కార్యమనికి ముఖ్యఅతిథిగా జనగామ పోపా అధ్యక్షుడు దోర్నాల వెంకటేశ్వర్లు, నల్ల నర్సింహులు మనవడు డాక్టర్ శ్రీనివాస్, పద్మశాలి కళ్యాణ మండప నిర్మాణ కమిటీ ఉపాధ్యక్షులు భోగ రాందయాకర్, చేనేత సెల్ జనగామ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సామల పరమేశ్వర్ పాల్గొని మాట్లాడారు. నల్లా నర్సింహులు అతి పిన్న వయసులోనే తెలంగాణ సాయుధ పోరాటంలో పాల్గొన్నారని గుర్తుచేశారు. తెలంగాణ చరిత్ర, సంస్కృతి, ప్రగతి, భాష, యాస పరిరక్షణ కోసం ప్రజలను చైతన్యం చేశారన్నారు. కార్యక్రమంలో జనగామ పోపా ఉపాధ్యక్షులు ఏల జనార్దన్, కాముని శ్రీనివాస్ బాబు, పోపా కార్యదర్శి మదాసు ఎల్లయ్య, కళ్యాణ మండప నిర్మాణ కమిటీ ఉపాధ్యక్షులు మచ్చ బాలనర్సయ్య, మంగళంపెల్లి జనార్దన్, నల్ల యాదగిరి, కలకుంట్ల చంద్రశేఖర్, పాము గోపి తదితరులు పాల్గొన్నారు.


WANTED విలేకరులు కావలెను




'మన చౌరాస్తా' తెలుగు దిన పత్రికలో పనిచేసేందుకు జిల్లా స్టాఫర్లు, కంట్రీబ్యూటర్లు కావలెను. తెలుగు భాషపై పూర్తి స్థాయిలో పట్టు.. సమకాలీన రాజకీయాలు, సామాజిక అంశాలపై అవగాహన ఉండి.. రాయగల వారికి 'మన చౌరాస్తా' సాదర స్వాగతం పలుకుతోంది.

సెల్ : 9676400812

# స్టైలిష్ సమంత

మన చౌరాస్తా, సినిమా : చాలా కాలం తర్వాత ఇప్పుడిప్పుడే మరోసారి అడియన్స్ ముందుకు వస్తుంది హీరోయిన్ సమంత. అటు సోషల్ మీడియాలో వరుస ఫోటోషూట్స్ షేర్ చేస్తున్న సామ్.. ఇటీవలే సిటాడెల్ వెబ్ సిరీస్ టీమ్ మెంబర్స్‌తో సందడి చేసింది. సిటాడెల్ వెబ్ సిరీస్ ప్రమోషన్లలో భాగంగా గ్లోబల్ స్టార్ ప్రియాంక చోప్రాతో కలిసి ఫొటోలకు ఫోజులిచ్చింది. అలాగే తాజాగా సినీరంగంలో హీరోయిన్స్ ప్రతిష్టాత్మకంగా భావించే ఉమెన్ ఆఫ్ ది ఇయర్ అవార్డ్ అందుకుంది. ఈ శుక్రవారం దుబాయ్ వేదికగా జరిగిన ఐఫా 2024 వేడుకల్లో ఈ పురస్కారాన్ని అందుకుంది సామ్. దీంతో ఆమెకు బాలీవుడ్, టాలీవుడ్ స్టార్స్ శుభాకాంక్షలు తెలుపుతున్నారు. ఈ క్రమంలోనే గత నాలుగు రోజులుగా స్టైలీష్ లుక్స్ లో వరుస ఫొటోషూట్స్ చేస్తూ ఫాలోవర్లను ఆకట్టుకుంటుంది సామ్. ఈవెంట్స్, పార్టీలలో తన స్టైల్‌తో అందరిని ఆశ్చర్యపరుస్తుంది. ఇటీవలే ఓ ఈవేంట్‌లో సమంత తన సన్నిహితురాలు క్రేషా బజాజ్ రూపొందించిన అద్భుతమైన పాస్టెల్ గ్రీన్ కో-ఆర్డ్ సెట్‌తో అభిమానులను అలరించింది. గ్రీన్ స్టైలీష్ డ్రెస్సుకు తగినట్లుగా బంగారు చెవిపోగులను ధరించి మరింత స్పెషల్ అట్రాక్షన్ అయ్యింది. ఇక తన లుక్ కు తగినట్లుగా విలాసవంతమైన బల్గారీ సర్పెంటీ వాచ్ ధరించింది. ఈ వాచ్ సామ్ లుక్ ను మరింత అందంగా మార్చేశాయి. దీంతో ఆ వాచ్ ధర గురించి తెలుసుకోవడానికి నెట్టింట సెర్చింగ్ స్టార్ట్ చేశారు ఫ్యాన్స్. నివేదికల ప్రకారం సమంత ధరించిన లగ్జరీ బల్గారీ వాచ్ ధర రూ.45.5 లక్షలు అని తెలుస్తోంది. ఇదిలా ఉంటే.. సామ్ ఇటీవలే లండన్‌లోని సిటాడెల్ వరల్డ్ పార్టీకి హాజరయ్యారు. అక్కడ ఆమె మరోసారి అందరి లుక్ ను తనవైపు తిప్పకుంది. ఈసారి క్రేషా బజాజ్ రూపొందించిన అధునాతన నేవీ-బ్లూ డ్రెస్ లో కనిపించింది. కొన్నాళ్లుగా అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న సామ్.. సినిమాలు తగ్గించింది. నిత్యం యోగా, మెడిటేషన్ చేస్తూ తన ఫాలోవర్లకు సైతం ఆరోగ్య సూచనలు ఇస్తుంది.

